Andhra Jyothy                                                  Dt- 31/05/16.

# దివ్యాంగుల పింఛన్ 2 వేల పెంపునకు కృషి : డిప్యూటీ సీఎం

సైదాబాద్ : సీఎం కేసీఆర్‌తో మాట్లాడి దివ్యాంగుల పింఛన్‌ను రూ.1500 నుంచి రూ.2 వేలకు పెంచేందుకు కృషి చేస్తానని డిప్యూటీ సీఎం మహమూద్ అలీ తెలిపారు. మలక్‌పేటలో దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పార్కు, లూయిస్ బ్రెయిలీ విగ్రహాన్ని ఆయన హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, గ్రేటర్ కమిషనర్ జనార్దన్‌రెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో మూడు శాతం వికలాంగుల కోటా కింద ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. దివ్యాంగులకు ప్రత్యేక మ్యూజియం, సంగీత కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. హెచ్ఎం ఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ మెట్రో స్టేషన్‌లలో, రైళ్లలో వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించనున్నట్టు తెలిపారు. కమిషనర్ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళా గ్రూపుల మాదిరిగా దివ్యాంగులకు స్వశక్తి గ్రూపులు ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్బీనగర్ జడ్సీ రఘుప్రసాద్, ఫేడ్ చైర్మన్ గంగారాం, శ్రీశైలం,



బ్రెయిలీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మహమూద్ అలీ, ఎన్వీఎస్ రెడ్డి, జనార్దనరెడ్డి

నాగభూషణం, మలక్‌పేట నియోజకవర్గం జాగృతి కన్వీనర్ రాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంధకళాకారులు పాడిన పాటలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.